జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | శనివారం 29 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 209 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## జిల్లాకు బెర్త్ ఖాయం..!

### పరిశీలనలో భూపతిరెడ్డి పేరు

### గతంలో బోధన్ నిజామాబాద్ అర్బన్ ఆర్మూర్ బాల్కొండకు వరస బెర్తులు

### రూరల్‌కు మొదటి నుండి మొండి చెయ్యి...



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 28**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి లభించలేదు జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు ఇందులో ఒకరు సీనియర్ నాయకుడైన బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మరొకరు రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి సీనియార్టి ఆధారంగా పరిశీలించిన పార్టీ అధిష్టా నం సుదర్శన్ రెడ్డికి క్యాబినెట్ హోదా కల్పించి ప్రభుత్వ సలహాదారుగా నియమించింది ఇక రూరల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న భూపతి రెడ్డి ఇదివరకు ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు తాను కూడా మంత్రి పదవికి అర్హుడినే అంటు ఇటీవలే పెదవి విప్పారు ప్రస్తుతం పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సీతక్క జిల్లా ఇంచార్జి మంత్రిగా వ్యవహరిస్తు అభివృద్ధి పనులను సమీక్షిస్తున్నారు జిల్లాకు చెందిన వారికి మంత్రి పదవి లేకపోవడంతో ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం ఎక్కడ లేదు దీంతో జిల్లా అభివృద్ధి కుంటుపడుతుంది అన్న విమర్శలు వస్తున్నాయి ఇటీవల జరిగిన క్యాబినెట్ విస్తరణలో కూడా జిల్లాకు సముచిత స్థానం దక్కక పోవడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది రాష్ట్ర రాజకీయాలలో తాజాగ జరుగుతున్న పరిణామాల దృశ్య దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు మరికొందరి పైన పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో మరోసారి పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ లేదా ప్రక్షాళన జరిగే అవకాశాలు ఉన్నట్లు - మిగతా 2లో

## విద్య, వైద్య రంగాల బలోపేతమే ధ్యేయం

### -- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు వైద్యాధికారులతో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.?విద్యాశాఖ తో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, పదో తరగతి ఫలితాల మెరుగుదల మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు.?వైద్యశాఖ అధికారులతో పీహెచ్‌సీల్లో సరిపడా మందుల లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు,గర్భిణీలు-చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. పేదలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యాన్ని అందించడమే మన ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియ పరిశీలన

### అదనపు కలెక్టర్ విక్టర్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలి.పిట్లం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లి, మద్దెల చెరువు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శుక్రవారం పరిశీలించారు.పిట్లం మండల తహసీల్దార్, పీడీసీ అధికారితో కలిసి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి సమర్పిస్తున్న ధ్రువపత్రాలు, ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను అందించి, వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు. హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,పిట్లం మండల తహసీల్దార్,పీడీసీ అధికారి,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## చలానా కాదు.. రాఖీతో రోడ్డు భద్రతపై అవగాహన!

### హెల్మెట్ లేని వాహనదారులకు రాఖీలు కట్టిన కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు

### ప్రేమతో చెప్పిన భద్రతా మాటకు వాహనదారుల నుంచి సానుకూల స్పందన

### జరిమానాల కంటే అవగాహనతోనే మార్పు.. సాధ్యమని పోలీసుల సందేశం





**కామారెడ్డి టౌన్, ఆగస్టు 28, ప్రజా జ్యోతి**

రాఖీ పండుగను పురస్కరించుకుని కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చలానాలు విధించే పోలీసులు.. రాఖీ పండుగ సందర్భంగా మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులను ఆపి జరిమానాలు విధించకుండా.. వారికి ఆప్యాయంగా రాఖీలు కట్టి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. 'చలానా కంటే మీ ప్రాణం ముఖ్యం.. హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరండి' అనే సందేశాన్ని ఈ సందర్భంగా అందించారు. కామారెడ్డి డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ఎదుట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వచ్చిన పలువురు వాహనదారులను పోలీసులు ఆపారు. అయితే వారిపై వెంటనే జరిమానా విధించకుండా.. ముందుగా వారి భద్రత గురించి వివరించారు. అనంతరం మహిళా ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులకు బొట్టు పెట్టి రాఖీలు కట్టి రాఖీ పండుగ - మిగతా 2లో

# తోబుట్టువుల అనుబంధం ఎంతో గొప్పది: సర్పంచ్ అరటి రఘు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్ట్. 28** ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు ఇందల్వాయి: రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి గ్రామ సర్పంచ్ అరటి రఘు తన తోబుట్టువైన అక్క లక్ష్మి చేత రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోబుట్టువుల అనుబంధానికి మించింది ఏదీ లేదని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ తోబుట్టువులను కంటతడి పెట్టకుండా సంతోషంగా చూసుకోవాలని సర్పంచ్ అరటి రఘు కోరారు. ప్రతి గ్రామ సర్పంచ్ తమ తోబుట్టువుల చేత రాఖీ కట్టించుకుని, వారితో ఆనందంగా గడపాలని సూచించారు. రక్షాబంధన్ పండుగను గ్రామ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఒకరినొకరు రాఖీలు కట్టించుకుని సంతోషంగా ఉండాలని రఘు కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని రక్షాబంధన్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

# రక్షాబంధన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలి: పి ఆర్ టి యు అధ్యక్షులు.భార్గవ్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 28** ఇందల్వాయి: రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని పీఆర్టీయూ మండల అధ్యక్షులు భార్గవ్ తన అక్క రుక్మిణిబాయి, చెల్లెళ్లు భూలక్ష్మి, రాజశ్రీ, కల్పన చేత రక్షాబంధన్ కట్టించుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షులు భార్గవ్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ ప్రతి ఒక్కరూ ఆనందంగా గడిపే రోజని అన్నారు. గ్రామాల్లో, జిల్లాల్లో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకున్నారు. తనతోటి జత పనివారికి, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇందల్వాయి మండల ప్రజలకు, అధికారులు మరియు ఉద్యోగులకు రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి కుటుంబంలో సోదర సోదరీమణుల అనుబంధం మరింత బలపడాలని భార్గవ్ ఆకాంక్షించారు.

# రక్షాబంధన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలి: సర్పంచ్ దర్శనం మోహన్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 28** ఇందల్వాయి: రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ తన అక్క చెల్లెళ్లైన సప్న, సుకన్యల చేత రాఖీ కట్టించుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దర్శనం మోహన్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. తనతో పాటు మల్లాపూర్ గ్రామ ప్రజలు, ఇందల్వాయి మండల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ద్వారా ప్రతి ఒక్కరూ తమ సోదర, సోదరీమణులతో ఆనందాన్ని పంచుకోవాలని కోరారు. అలాగే తనతోటి సర్పంచులు, వారి అక్కచెల్లెళ్లు అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు, ఆత్మీయతలు వెల్లివిరియాలని సర్పంచ్ దర్శనం మోహన్ కోరుకున్నారు.

# ఘనంగా మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రొక్కం సంపత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సిరికొండ ( ప్రజా జ్యోతి )28** సిరికొండ మండలంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సిరికొండ మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రొక్కం సంపత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంభీరావుపేట అఖిల్, రమేష్ హేమంత్, నరహరి, పంచాయతీ కార్యదర్శి బాధావత్ తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అన్నాచెల్లెళ్ల అనురాగానికి రాఖీ బంధం

మండలవ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు, అన్నదమ్ములు తమ సోదరీమణులకు రాఖీలు కట్టుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. దీంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. 'నీకు నేను రక్ష.. నాకు నీవు రక్ష' అనే ఆత్మీయ భావనతో రాఖీలు కట్టుకుని తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలను చాటుకున్నారు. రాఖీ కట్టిన అనంతరం స్వీట్లు తినిపించుకుని, పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం స్వగ్రామాలకు చేరుకుని రాఖీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. తోబుట్టువుల మధ్య అనుబంధం జీవితాంతం ఇలాగే కొనసాగాలని, ఒకరికొకరు అండగా నిలుస్తూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనాలు చేస్తూ రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

నూతన సంఘ సభ్యుల ఎన్నిక

కులబాంధవుడి పదవి విరమణ కార్యక్రమం



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 28** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో,రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పద్మశాలి కుల దైవమైన మార్కండేయుడికి ప్రత్యేక పూజలు చేశారు.వేడుకల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అనంతరం కుల బాంధవుడు మానేటి మురళి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కీర్తి" శేషులు చౌటి లక్ష్మి నర్సు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రవి కుమార్,సుజాత దంపతులు జలధార పాత్రను మార్కండేయుడికి బహుకరించారు.అనంతరం జంజీరాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు, సంఘ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



**ఆర్మూర్,( ప్రజా జ్యోతి) ఆగస్టు 28న** ఆర్మూర్ పట్టణంలోని రామ్ భవన్ లో సామాజిక నాయకులు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ చార్టర్ ప్రెసిడెంట్, జి జి ఫౌండేషన్ చైర్మన్ లయన్ నివేదన్ గుజరాతీ ఎమ్ జె ఎఫ్ కు అక్క చెల్లెలు రక్ష బంధన్ శుభాకాంక్షలు తెలియచేసి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వదించడం జరిగిందని నివేదన్ తెలిపినారు.ఈ సందర్భంగా నివేదన్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత,రక్షణకు ప్రతీకగా జరుపుకునే పవిత్ర పండుగని మరియు అన్నా చెల్లెళ్ల బంధం ప్రేమకు, ఆప్యాయతకు ప్రతీక అని మీరు మాకు రక్షా మేము మీకు రక్షా మనమిద్దరం కలసి దేశానికి రక్షా అని తెలుపుతూ ఆర్మూర్ పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు పవిత్ర రక్షా బంధన్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుజరాతీ గీత,చవాన్ భావన, ఘటాడి నిర్మల, కొండల్వాడి మీరా బాయి, ప్రశాంతి, వినతి తదితరులు పాల్గొన్నారు.

# నల్లూరులో ఎస్ ఐ ఆర్ హియరింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ భుజంగరావు.



**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 28** మొన్నటి వరకు కొనసాగిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఓటరు జాబితాలో తప్పులున్న వారికి నోటీసులు అందజేయడం జరిగిందని, వాటిని సరిచేసుకుని పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. ఓటరు నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, ఎమ్మార్వో ముంతాజ్ బోద్దీన్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, జీపీవో, వార్డు సభ్యులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రాఖీ కట్టిన మాజీ జడ్పీటీసీ సభ్యురాలు అమిత



**ప్రజాజ్యోతి,వేల్పూర్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డికి మాజీ జెడ్పిటి సభ్యురాలు ఎనుగందుల అమిత పూర్ణానందం వేల్పూర్‌లోని ఆయన స్వగృహంలో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అమిత పూర్ణానందం ప్రశాంత్ రెడ్డికి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. అమిత పూర్ణానందం ప్రశాంత్ రెడ్డికి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# హుస్సేన్ నగర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**సిరికొండ ( ప్రజా జ్యోతి )28** సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది గ్రామప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్ యాదవ్,ఉప సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జీవన్ రెడ్డి కారోబార్ పండరి రేషన్ డీలర్ రాజారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

# రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి కి రాఖీ కట్టిన తన అక్క శ్రీమతి దొడ్ల సత్యవతి.



**కోటగిరి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి.** బాన్సువాడ శాసనసభ్యులు కుటుంబంలో రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) సందర్భంగా బాన్సువాడలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి కి తన అక్క శ్రీమతి దొడ్ల సత్యవతి రాఖీ కట్టి ఆత్మీయంగా ఆశీర్వదించారు. అన్నా--చెల్లెళ్ల అనుబంధానికి, అక్కా--తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ. ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్రమైన రక్షా బంధన్ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఘనంగా జరుపుకోవాలని పోచారం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అన్నా--చెల్లెళ్ల అనుబంధం, అక్కా--తమ్ముళ్ల ఆత్మీయత ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.

# సంప్రదాయాల సాక్షిగా.. రాఖీ పౌర్ణమి వేడుకలు

**ఏర్గట్లలో శ్రీ శివ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా జంధ్యాలు ధరించారు. అనంతరం సంఘ సభ్యులు పరస్పరం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంచుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రేమాభిమానాలు, ఆత్మీయత, సోదరభావాన్ని చాటుకుంటూ ఐకమత్యంగా వేడుకలు నిర్వహించారు. సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించడంతో పాటు సమాజంలో పరస్పర సహకారం, సోదరభావం మరింత బలపడాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు పిట్ల మధుకర్, శ్రీ శివ మార్కండేయ మాతృ సంఘ అధ్యక్షులు చెవిటి మనోహర్, సీనియర్ నాయకులు పిట్ల నరేష్, పిట్ల నవీన్, చుక్కల నరేష్, మచ్చ మారుతి, మచ్చ లక్ష్మణ్, జక్కని మధుసూదన్, మనోజ్ కుమార్, ఆడెపు గణేష్ బండి మహేష్,రాము వినోద్ , మాసం శివకుమార్, మచ్చ ప్రవీణ్తో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం .

..... శంకర్ గౌడ్ సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు.



నవీపేట్: (ప్రజా జ్యోతి)మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ అమరవీరులకు 28వ సంవత్సర వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె. శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 28 .2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ నుండి చలో సెక్రటేరియట్ వెళ్తున్న క్రమంలో బషీర్బాగ్ వద్ద విచక్షణారహితంగా లాఠీచార్జి బాష్ప వాయువులు, వాటర్ క్యాన్లుచివరకు కాల్పులు నిర్వహించడంతో ఇద్దరు సిపిఎం పార్టీ సభ్యులు బాలస్వామి రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ముగ్గురు చనిపోవడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు విద్యుత్తు చార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వం కూడా ముందుకు రావడానికి వెనుక ముందు ఆలోచించింది కానీ ఈరోజు విద్యుత్తు డిస్కొంట్లను ప్రైవేటు చేస్తూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి అలాంటి కుట్రలను సిపిఎం పార్టీ ముందే గ్రహించి పోరాటాలకు దించడానికి అయినా సిద్ధంగా ఉంటుందని కానీ ఈ స్మార్ట్ మీటర్లు పెట్టే విధానానికి వ్యతిరేకంగా పోరాటాల్లోకి జనాన్ని సమీకరిస్తామని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగానికి స్ఫూర్తిగా వారి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి పార్టీని ప్రజాసంఘాలను నిర్మించిన నాడే నిజమైన నివాళి అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీమండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్. దేవేందర్ సింగ్. షేక్ మహబూబ్. జంగం గంగాధర్,సావిత్రి,షమీం, సుశీల ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**బిచ్కుంద ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**



అన్నా తమ్ముడు అక్క చెల్లి బంధం బలంగా దృఢంగా ఉండాలని సంకల్పంతో రక్షాబంధన్ ను హిందూ సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. అన్న చెల్లెల అనుబంధానికి ప్రత్యేకత రక్షాబంధనం ఆత్మీయ బంధం రాఖీ పండుగ అన్న చెల్లెలు ఆత్మీయ ప్రతి రూపముగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగ ఆత్మీయతతో రాఖీ కట్టి నోటి తీపి చేస్తారు. రాఖీ కట్టిన బంధానికి నగదు, చీరలు, కానుకగా ఆశీర్వాదంతో ఇస్తారు. రాఖీ పౌర్ణమి రోజు అక్క తమ్ముడితో పాటు స్నేహితులు ఒకరిని ఒకరు కష్టసుఖాల్లో ఐక్యంగా ఉంటామని చేతికి రాఖి కడతారు. నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష అంటూ రాఖీ కట్టుకుంటారు. మనం హిందూ సంప్రదాయ ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఉత్తర భారత దేశంలో రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ గా పేర్కొంటారు. సోదరి తన సోదరుడికి అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయాలు చేకూరాలని చెల్లెలు మధ్య ప్రేమానురాగాలను సూచికగా ఈ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలో వచ్చే అతి ముఖ్యమైన పండుగలో రాఖీ పండుగ ఒకటి. సోదరీమణులు ఆత్మీయత అనురాగాలకు సూచికగా దీనిని నిర్వహించుకుంటారు. తనకు రక్షగా ఉండాలని కోరుతూ సోదరి సోదరుడికి రాఖీ కట్టుతుంది. రాఖీ అంటే రక్షణ బంధంగా సోదరుడు ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ తనకు రక్షణగా ఉండాలని రాఖీ కడుతారు.

# చలానా కాదు.. రాఖీతో రోడ్డు భద్రతపై అవగాహన!

-మొదటిపేజీ తరువాయి

శుభాకాంక్షలు తెలిపారు.

**ఆప్యాయతతో చెప్పిన భద్రతా సందేశం**

'అన్నా.. మీరు క్షేమంగా ఇంటికి చేరాలి.. మీ కుటుంబ సభ్యులు మీ కోసం ఎదురుచూస్తుంటారు.. అందుకే తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి' అంటూ పోలీసులు వాహనదారులకు ఆప్యాయంగా సూచనలు చేశారు. హెల్మెట్ ధరించడం కేవలం పోలీసుల నుంచి చలానా తప్పించుకోవడానికి కాదని, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడుకోవడానికి అత్యంత ముఖ్యమైన భద్రతా చర్య అని వివరించారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపే ప్రతిసారి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ఉపయోగించాలని పోలీసులు సూచించారు. వాహనాన్ని వేగంగా నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. రహదారిపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**జరిమానాల కంటే అవగాహనతోనే మార్పు**

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించడం మాత్రమే పరిష్కారం కాదని, ప్రజల్లో స్వచ్ఛందంగా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడమే ముఖ్యమని పోలీసులు తెలిపారు. ఈ ఉద్దేశంతోనే రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. రాఖీ అనేది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, అదే ఆప్యాయతతో వాహనదారులకు రాఖీ కట్టి వారి భద్రతపై పోలీసులు సందేశాన్ని అందించారు. 'మీ ఇంట్లో మీ కోసం కుటుంబం ఉంది.. రోడ్డు మీద జాగ్రత్తగా ఉండండి' అంటూ వాహనదారులకు సూచించారు. పోలీసులు జరిమానా విధించకుండా రాఖీ కట్టి భద్రత గురించి వివరించడంతో పలువురు వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై హెల్మెట్ లేకుండా వాహనం నడపబోమని కొందరు వాహనదారులు పోలీసులకు హామీ ఇచ్చారు.

**కుటుంబం కోసం.. హెల్మెట్ తప్పనిసరి**

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఎంతో కీలకమైన రక్షణగా ఉంటుందని పోలీసులు తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత వాహనాలను అతివేగంగా నడపకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు పాటిస్తూ ప్రయాణించాలని కోరారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రతను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

**ఆకట్టుకున్న వినూత్న కార్యక్రమం**

రాఖీ పండుగ సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం వాహనదారులను ఆకట్టుకుంది. సాధారణంగా పోలీసులు అంటే చలానాలు, తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు గుర్తుకు వస్తాయని, అయితే ఈ కార్యక్రమంలో పోలీసులు ఆప్యాయంగా రాఖీలు కట్టి భద్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమని పలువురు వాహనదారులు పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తే వాహనదారుల్లో బాధ్యత పెరుగుతుందని అధికారులు తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్తో పాటు మహిళా ట్రాఫిక్ సిబ్బంది శోభ, స్వప్న, అనిత, మూసిన్ ఖాన్, తిరుపతి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. రాఖీ పండుగను రోడ్డు భద్రతా అవగాహనకు వేదికగా మార్చిన ట్రాఫిక్ పోలీసుల కార్యక్రమం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# యూనిఫాం కుట్టు పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ఎస్ఐఆర్ ప్రక్రియ, యూనిఫాం కుట్టు పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి,మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు అందేలా కుట్టు పనులు పూర్తి చేయాలి.మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై.గిరి శుక్రవారం పరిశీలించారు. ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియలో భాగంగా అందుతున్న దరఖాస్తులు, ధృవపత్రాల పరిశీలన, సంబంధిత రికార్డులను పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. హియరింగ్కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహకారం అందించాలని తెలిపారు. అనంతరం లచ్చాపేట గ్రామంలో విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా యూనిఫాంలను నాణ్యతతో కుట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాం కుట్టు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరళ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు




**ప్రజాజ్యోతి, ఏర్గట్ల** మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, జంధ్యాల పౌర్ణమి విశిష్టతను స్మరించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం సంఘ సభ్యులు జంధ్యాలు ధరించి, పరస్పరం పౌర్ణమి శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి సంవత్సరం జంధ్యాల పౌర్ణమి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. యువతకు కూడా తమ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సంఘ సభ్యులంతా ఒకే వేదికపై కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలువేరి సంతోష్, ఉపాధ్యక్షులు కట్కం గంగాధర్, కార్యదర్శి, క్యాషియర్ గుడ్ల సంతోష్, సంఘ సభ్యులు అడిచర్ల జనార్దన్ , పూర్ణానందం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా బలరామ జన్మదినం రక్షాబంధన్ వేడుకలు.





**బోధన్ (ప్రజా జ్యోతి)** ఆర్ సి ఇన్చార్జ్ చల్లా నాగేశ్వరరావు: బోధన్ పట్టణంలోని స్థానిక ఇస్కాన్ భక్తి కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బలరామ పూర్ణిమ మరియు రక్షాబంధన్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం 4:30 నిమిషాలకు మంగళహారతి, ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఘర్షణ హారతి, 12 30 నిమిషాలకు అలాగే బలరాముని జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన భక్తి పరవశం కూడిన తరగతులు బోధించడం జరిగింది. సాయంకాలం కృష్ణ బలరామ పంచామృతం వివిధ పండ్ల రసాలతో మహాభిషేకం మహా హారతి తదనంతరం తొమ్మిది రకాల వంటకాలతో మహా ప్రసాదం ఇతరులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ మహా కార్యక్రమంలో రత్నమై రాధిక మాతాజీ, అశోక్ నీతాయి దాస్, ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు బెర్త్ ఖాయం..!

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది ఇదే జరిగితే ఈసారి జిల్లాకు బెర్త్ దక్కడం కాయమె అనే ఊహగానాలు వెలబడుతున్నాయి రెండు రోజుల క్రితం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఆయన చెబుతున్నప్పటికీ మంత్రి పదవి విషయం కూడా ప్రధానంగా చర్చకు వచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు అయితే జిల్లా భౌగోళిక రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రూరల్ నియోజకవర్గం వైపు మొగ్గు చూపే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ఈ కోణంలో కూడా పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది ఎందుకంటే ప్రస్తుత నిజామాబాద్ జిల్లాకు సంబంధించి ఐదు నియోజకవర్గాల రాజకీయ ముఖ చిత్రాలను గనుక పరిశీలిస్తే గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బోధన్ సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ అర్బన్ డి శ్రీనివాస్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి పలుమార్లు మంత్రి పదవులు చేపట్టగా బాల్కొండ నుండి సురేష్ రెడ్డికి శాసనసభ స్పీకర్ పదవి లభించింది ఇక నిజామాబాద్ రూరల్ ( డిచ్ పల్లి) నియోజకవర్గం విషయానికి వస్తే మొదటినుండి మొండి చెయ్యి ఇచ్చినట్లు కనిపిస్తుంది ఈ నియోజకవర్గం నుండి ఇప్పటివరకు ఎవరికీ మంత్రి పదవి లభించలేదు దీంతో పార్టీకి సరైన నాయకత్వం లేకుండా పోయింది 1978 లో కాంగ్రెస్ పార్టీ తరఫున అంతిరెడ్డి బాల్ రెడ్డి ఒక్కసారి మాత్రమే గెలుపొందారు1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీ కనుమరుగైపోయింది ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆ పార్టీ ఎమ్మెల్యే మాండవ వెంకటేశ్వరరావుకు పలు మంత్రి పదవులు కేటాయించి నియోజకవర్గన్ని టిడిపి కంచుకోటగా మలుచుకుంది గతంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం ఈ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి చెందారు 2008 మధ్యకాలంలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి నిలిచిన ఆకుల లలిత విజయం సాధించింది కానీ తక్కువ కాలం సమయం ఉండటం వల్ల నియోజకవర్గంలో ఆమె పార్టీని బలోపేతం చేయలేకపోయారు 2009 తిరిగి టిడిపి గెలుచుకోగా 2018-2023 టిఆర్ఎస్ బాగా వేసింది తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో రేకులపల్లి భూపతిరెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందె గతంలో ఆయన ఎమ్మెల్సిగా పనిచేసిన అనుభవం దృశ్య ఆయనకు మంత్రి పదవి లభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది ఇదే జరిగితే నియోజకవర్గం అభివృద్ధి తో పాటు పార్టీ పటిష్టం అవుతుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

# మాతృభాషల పరిరక్షణకు మార్గదర్శి

-- సవరల అక్షర బ్రహ్మ గిడుగు రామమూర్తి
-- ఆగస్టు 29 గిడుగు జయంతి
-- తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా
-- గుమ్మడి లక్ష్మీనారాయణ ఆదివాసి రచయితల వేదిక





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** తెలుగు భాషకు వ్యవహారిక రూపాన్ని అందించేందుకు జన్మాంతం పోరాడిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు. అయితే గిడుగు సేవ కేవలం తెలుగు భాషకే పరిమితం కాలేదు. సవర గిరిజనుల భాష, సంస్కృతి, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి భారతదేశ భాషా చరిత్రలోనే ఒక విశిష్ట అధ్యాయం. సవరలకు అక్షరజ్ఞానం అందించినందుకు ఆయనను 'సవరల అక్షర బ్రహ్మ'గా స్మరించుకోవడం సముచితం. 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో వెంకటమ్మ, వీర్రాజు దంపతులకు గిడుగు జన్మించారు. విజయనగరం మహారాజా కళాశాలలో విద్యాభ్యాసం చేసిన ఆయన, సహాధ్యాయి గురజాడ అప్పారావుతో కలిసి తెలుగు భాషలో కొత్త ఆలోచనలకు బాటలు వేశారు. చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న సమయంలో పర్లాకిమిడి పరిసర కొండ ప్రాంతాల్లో నివసించే సవర గిరిజనుల జీవనాన్ని ఆయన నిశితంగా గమనించారు. సవరలు ప్రకృతి ఆరాధకులు. తమకంటూ ప్రత్యేకమైన భాష, సంస్కృతి, జీవన విధానం, కళారూపాలు కలిగిన సమాజం. అయితే విద్యకు దూరంగా ఉండటం వారి అభివృద్ధికి ప్రధాన అవరోధంగా ఉందని గిడుగు గుర్తించారు. వారి వెనుకబాటుతనాన్ని తొలగించాలంటే..వారి మాతృభాషలోనే విద్య అందిస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించారు. అందుకే సవర భాషను నేర్చుకున్నారు. సవర పిల్లలకు పాఠశాలలు ఏర్పాటు చేశారు. సవర వాచకాలు, కథలు, పాటల పుస్తకాలు రూపొందించారు. తెలుగు--సవర, సవర--తెలుగు నిఘంటువులను సిద్ధం చేశారు. సవర భాష వ్యాకరణ నిర్మాణంపైనా పరిశోధన చేశారు. ఆయన కృషి ఫలితంగా 1911లో పలు సవర భాషా గ్రంథాలను ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం ప్రచురించింది. గిడుగు సేవాభావానికి, తన కృషికి ప్రభుత్వం పారితోషికం ఇవ్వజూపినప్పుడు, ఆ డబ్బుతో ఒక పాఠశాలను స్థాపించి, తాను ఏర్పాటు చేసిన బడులకు నిధులు ఇవ్వాలని కోరారు. విద్యను వ్యక్తిగత గౌరవంగా కాకుండా సామాజిక మార్పుకు సాధనంగా చూసిన మహోన్నత దృక్పథం అది. సవర భాషపై ఆయన పరిశోధనలు దేశ, విదేశీ భాషావేత్తల దృష్టిని ఆకర్షించాయి. సవర భాషకు సంబంధించిన వ్యాకరణాన్ని ఆంగ్లంలో రచించారు. సవరల జీవనం, సంస్కృతి, భాషపై పరిశోధనలు సాగించిన నృశాస్త్రవేత్తలతోనూ ఆయన చర్చించారు. ఆయన భాషా పరిశోధనలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. వివిధ గౌరవాలు, బిరుదులు ఆయనను వరించాయి. అయితే గిడుగు మహోన్నతతనం కేవలం సవర భాషపై చేసిన పరిశోధనలోనే లేదు. తెలుగు భాషను సామాన్య ప్రజలకు చేరువ చేయడానికి ఆయన సాగించిన వ్యవహారిక భాషోద్యమం కూడా చారిత్రాత్మకం. పండితుల గ్రాంధిక భాషకు పరిమితమైన తెలుగు, ప్రజల నిత్యజీవితంలో మాట్లాడే భాషగా, బోధనా భాషగా ఎదగాలని ఆయన పట్టుదలగా పోరాడారు. అందుకే గ్రాంధిక భాషావాదుల పాలిట ఆయన 'పిడుగు'గా నిలిచారు. గిడుగు ఆలోచనలో భాష అంటే కేవలం పదాలు, వ్యాకరణం కాదు. భాష ఒక సమాజపు ఆత్మ. మాతృభాషలో విద్య ఒక హక్కు. భాషను కాపాడటం అంటే ఒక జాతి జ్ఞాపకాలను, సంస్కృతిని, అస్తిత్వాన్ని కాపాడటమే. ఈ భావన ఆయన సవర సేవలో స్పష్టంగా కనిపిస్తుంది. నేడు ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో అనేక ఆదిమ, గిరిజన భాషలు అంతరించే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. భాషను మాట్లాడే తరాలు తగ్గిపోవడం, మాతృభాషలో విద్య అందకపోవడం, స్వంత లిపి--సాహిత్య సంపద నిర్లక్ష్యానికి గురికావడం వంటి కారణాలు భాషల మనుగడను దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గిడుగు చూపిన మార్గం మరింత ప్రాసంగికంగా మారింది. సవర భాషతో పాటు ఇతర గిరిజన, ఆదిమ భాషల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. మాతృభాషలో ప్రాథమిక విద్య, స్థానిక భాషల్లో పాఠ్యపుస్తకాలు, నిఘంటువులు, డిజిటల్ భాషా వనరులు, జానపద సాహిత్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. గిరిజన యువతను తమ భాషల పరిశోధన, బోధన, సాహిత్య సృష్టిలో భాగస్వాములను చేయాలి. 1940 జనవరి 22న గిడుగు కన్నుమూసినా, ఆయన ఆలోచనలకు మరణం లేదు. సవరలకు బీజాక్షరాలను అందించిన 'ఆదిగురువు'గా, తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి దిశానిర్దేశకుడిగా ఆయన చిరస్మరణీయుడు. ఆగస్టు 29న గిడుగు జయంతిని జరుపుకోవడం అంటే...మాతృభాషకు గౌరవం ఇవ్వడం, అంతరించిపోతున్న భాషలను కాపాడటం, ప్రతి బిడ్డకు తన భాషలో విద్య అందించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించడం. అదే గిడుగుకు మనం అందించే నిజమైన నివాళి.

## అలంది భక్తి యాత్ర.. బైరాపూర్‌లో అన్నదాన మహోత్సవం

విఠలేశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్యే పోచారం ప్రత్యేక పూజలు



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 28:** బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో విఠలేశ్వర ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గ్రామానికి చెందిన పండరి పటేల్ జాదవ్ అలందిలో శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్, తుకారం మహారాజ్‌ల దర్శనం చేసుకుని అనంతరం స్వగ్రామానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన మహోత్సవంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం ఆనందదాయకమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల విట్టల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయిని శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ యువ నాయకుడు శశికాంత్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని జంధ్యాల పౌర్ణమి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సామూహికంగా నూతన యజ్ఞోపవీతాలు ధరించారు. అనంతరం మార్కండేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, పట్టణ అధ్యక్షుడు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షుడు సామల రాజు, ప్రధాన కార్యదర్శి సామల విజయ్, కోశాధికారి తాటిపాముల శివకుమార్, సలహాదారులు సంతోష్, ప్రభు, నారాయణ, శ్రీహరి, శ్రీనివాస్, గంగ కిషన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా పద్మశాలి కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** నూతనంగా ఎన్నికైన కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం కార్య వర్గం సిరిసిల్ల రోడ్డులో గల శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మ సూత్ర భక్త మార్కండేయ మందిరంలో రాఖీ పౌర్ణమి ఉత్సవాలను అధ్యక్షులు సబ్బని కృష్ణ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. పద్మ బ్రాహ్మణ పండితులు మహేష్ భార్గవ్ పంతులు పర్యవేక్షణలో ఉదయం అభిషేకాలు గాయత్రి ధారణ మరియు గణపతి గాయత్రి హోమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. పట్టణంలో ఉన్నటు వంటి పద్మశాలి బంధువు లందరూ అధిక సంఖ్యలో పాల్గొని.మృత్యుంజయుడు అయిన మార్కండేయ స్వామిని తలుచుకొని. పద్మశాలి వంశస్తుల వృత్తి నూలు పోగులను జత చేసి .జంధ్యం గా తయారు చేసిన ఘన చరిత్ర పద్మశాలి వంశస్థులది అని గుర్తు చేసుకోవడమయినది కార్యక్రములోభాగంగా గాయత్రి ధారణ చేయడమైనది మరియు హోమ కార్యక్రమంలో పద్మశాలి దంపతులు పాల్గొని హోమ కార్యక్రమమును నిర్వహించడమైనది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు. సబ్బని కృష్ణహరి,ప్రధాన కార్యదర్శి గుర్రపు నరసింహస్వామి,కోశాధికారి అల్వాల గోపాల్, కార్యనిర్వాహన అధ్యక్షులు సామల బాల్ నర్సయ్య,ఉపాధ్యక్షులు అలవాల సతీష్,దూస వెంకట స్వామి,పడిగే శ్రీనివాస్, కైరం కొండ రమేష్,సహాయ కార్యదర్శులు నక్క శ్రీనివాస్,బండమీది రాజేశం,మరియు గౌరవ అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్,బొమ్మరి భూమేష్,బొమ్మరి రాజయ్య,సప శివరాములు,లీగల్ అడ్వైజర్స్ గోనెల జగన్నాథం క్యాతం సిద్ధి రాములు బత్తిని నాగభూషణం,జిల్లా అధ్యక్షులు సిరిగాది లక్ష్మీనరసింలు,బాస రఘుకుమార్,సబ్బని ధర్మపురి,మాదాసు లింగం,కాశీ జనార్దన్,కె. రామచంద్రం, ఐరన్ ఐరేని సందీపు,గూడూరి గంగయ్య,షేర్ల రమేష్, తుమ్మ రమేష్,రుమాండ్ల మహేందర్, కోడం చంద్రమౌళి,తాటిపాముల సందీపు, సామల రవి, క్యాతం లక్ష్మణ్,డి. బల్రామ్,గుండ్లపల్లి శ్రీనివాస్,రమేష్ షర్బని, మహిళా నాయకురాలు. మంత్రి సుమప్రియ, చింతల పోశవ్వ,మీనా నాగభూషణం,తదితరులు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొని దిగ్విజయము చేయడమైనది.

## లబనా మహిళల ఆత్మీయత.. ఎమ్మెల్యేకు రాఖీలు



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ నివాసంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లబనా సమాజానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో ఆప్యాయంగా మమేకమై, వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్‌తో పాటు లబనా సమాజ మహిళలు పాల్గొన్నారు.

## మందిర నిర్మాణానికి రూ.5.75 లక్షల విరాళం



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం నేరల్ తండాలోని శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామ్‌రావు మహారాజ్ మందిరానికి శుక్రవారం రూ. 5.75 లక్షల విరాళం అందజేశారు. మందిరం కోసం వేలం పాట ద్వారా వచ్చిన మొత్తాన్ని బస్సి తాన్‌సింగ్ నాయక్, అంగ్రేజీ, ఉమ్లా సక్రం నాయక్ ఆధ్వర్యంలో మందిరం చైర్మన్ ధారావత్ రవీందర్‌కు అందజేశారు.మందిర అభివృద్ధి, నిర్మాణ పనులకు తమ వంతు సహకారం అందించిన దాతలను గ్రామ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ భజన్‌లాల్, బిచ్య చంద్రు, బాల్‌సింగ్ భగత్, రాథోడ్ సుభాష్, మోతీలాల్ పర్మ, రాథోడ్ సంతోష్, రాథోడ్ జైరాం తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి ఎమ్మెల్యే చేయూత



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన పోకల సవిత అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్నాల లక్ష్మణ్ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి బాధితురాలికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు.బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు ముదెల్లి గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముదెల్లి అధ్యక్షుడు వడ్నాల లక్ష్మణ్, సీనియర్ కార్యకర్తలు వడ్డే వెంకటి, చాకలి బాలయ్య, కాగుల రమేష్ (రాము), యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్, యూత్ అధ్యక్షుడు దేశాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోమము గాయత్రి దారణ కార్యక్రమం




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి వివేకానంద కాలనీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సీతారామాంజనేయ మందిరంలో బండమీది విట్టల్ ఆధ్వర్యంలో హోమము గాయత్రి దారణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా షేర్ల రాములు,సిరి గాద లక్ష్మీనరసింలు, చాట్ల రాజేశ్వర్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. న్యాయ సలహాదారులు క్యాతం సిద్ధిరాములు, బత్తిని నాగభూషణం మరియు అధ్యక్షులు భోగ వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి క్యాదారి శ్రీనివాస్, కోశాధికారి బండమీది అరవిద్, సంఘ సభ్యులు నాగుల శ్రీధర్ అల్లి శంకర్, పడిగే రాములు, చెలిమెల పెంటయ్య, మెరుగు రవికుమార్, మంగళపల్లి పెంటయ్య, సామల బాలకృష్ణ, చక్రవర్తి సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి పి ఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నూతన సీఐ చౌదరి వీరయ్య



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన చౌదరి వీరయ్య శుక్రవారం సాయంత్రం గాంధారి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలని, వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సీఐ స్పష్టం చేశారు.అనంతరం పోలీస్ సిబ్బంది సీఐ చౌదరి వీరయ్యకు గౌరవ వందనం చేశారు .ఈ కార్యక్రమం లో ఏ ఎస్. ఐ ప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులు



**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం తండా గ్రామపంచాయతీలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగారాం నాయక్, ఉపసర్పంచ్ మంజ గోపాల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం నాయక్, ఉపసర్పంచ్ మంజ గోపాల్, వార్డు సభ్యుడు తాన్‌సింగ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** అన్నా తమ్ముడు అక్క చెల్లి బంధం బలంగా దృఢంగా ఉండాలని సంకల్పంతో రక్షాబంధన్ ను హిందూ సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. అన్న చెల్లెల అనుబంధానికి ప్రత్యేకత రక్షాబంధనం ఆత్మీయ బంధం రాఖీ పండుగ అన్న చెల్లెలు ఆత్మీయ ప్రతి రూపముగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగ ఆత్మీయతతో రాఖీ కట్టి నోటి తీపి చేస్తారు. రాఖీ కట్టిన బంధానికి నగదు, చీరలు, కానుకగా ఆశీర్వాదంతో ఇస్తారు. రాఖీ పౌర్ణమి రోజు అక్క తమ్ముడితో పాటు స్నేహితులు ఒకరిని ఒకరు కష్టసుఖాల్లో ఐక్యంగా ఉంటామని చేతికి రాఖి కడతారు. నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష అంటూ రాఖీ కట్టుకుంటారు. మనం హిందూ సంప్రదాయ ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఉత్తర భారత దేశంలో రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ గా పేర్కొంటారు. సోదరి తన సోదరుడికి అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయాలు చేకూరాలని చెల్లెలు మధ్య ప్రేమానురాగాలను సూచికగా ఈ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలో వచ్చే అతి ముఖ్యమైన పండుగలో రాఖీ పండుగ ఒకటి. సోదరీమణులు ఆత్మీయత అనురాగాలకు సూచికగా దీనిని నిర్వహించుకుంటారు. తనకు రక్షగా ఉండాలని కోరుతూ సోదరి సోదరుడికి రాఖీ కట్టుతుంది. రాఖీ అంటే రక్షణ బంధంగా సోదరుడు ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ తనకు రక్షణగా ఉండాలని రాఖీ కడుతారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చౌదరి వీరయ్య

--సదాశివనగర్ సీఐగా పనిచేసిన సంతోష్ కుమార్. సిసిఎస్ కామారెడ్డికి బదిలీ
--నూతన సీఐ గా చౌదరి వీరయ్య
--స్వాగతం పలికిన ఎస్సై పుష్పరాజ్.



**సదాశివనగర్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** ఇంతకాలం సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి. సంతోష్ కుమార్. సిసిఎస్ కామారెడ్డి కి బదిలీ అయ్యారు. వారికి ఎస్సై పుష్పరాజ్. పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈయన స్థానంలో నూతన సీఐ గా చౌదరి వీరయ్య కు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వీరయ్య. మాట్లాడుతూ శాంతి భద్రతల పట్ల రాజి లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తామన్నారు.

ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ పేకాట గుట్కా మట్కా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవు అన్నారు. బదిలీపై వెళ్తున్న సిఐ సంతోష్ కుమార్. కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఆత్మీయ అనుబంధానికి రక్షాబంధన్

**నాకు నువ్వు రక్ష నేను నీకు రక్ష**



**సదాశివనగర్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** అన్నా తమ్ముళ్ల అక్కాచెల్లెళ్ల అనుబంధం ఎల్లవేళలా బలంగా ఉండాలని సంకల్పంతో రక్షాబంధన్ ను హిందూ సాంప్రదాయ బద్ధంగా అన్నదమ్ములు అక్క చెల్లెలు జరుపుకుంటారు. అన్న చెల్లెల అనుబంధానికి ప్రత్యేకత రక్షాబంధన్ ఆత్మీయ బంధం రాఖీ పండుగ అన్న చెల్లెలు ఆత్మీయ ప్రతి రూపముగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగ ఆత్మీయతతో నుదుటికి తిలకం దిద్ది రాఖీ కట్టి నోటి తీపి చేస్తారు. రాఖీ కట్టిన బంధానికి కానుకలుగా నగదు, చీరలు అన్నదమ్ములు అక్క చెల్లెళ్లకు ఆశీర్వాదంతో ఇస్తారు. రాఖీ పౌర్ణమి రోజు అక్క తమ్ముడితో పాటు స్నేహితులు ఒకరిని ఒకరు కష్టసుఖాల్లో ఐక్యంగా ఉంటామని చేతికి రాఖి కడతారు. నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష అంటూ రాఖీ కట్టుకుంటారు. హిందూ సంప్రదాయ ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమిని ఉత్తర భారత దేశంలో రక్షాబంధన్ గా పేర్కొంటారు. సోదరి తన సోదరుడికి అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయాలు చేకూరాలని అక్క చెల్లెలు అన్నా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను సూచికగా ఈ పండుగ జరుపుకుంటారు. సోదరీమణులు ఆత్మీయత అనురాగాల కు సూచికగా దీనిని నిర్వహించుకుంటారు. తనకు రక్షగా ఉండాలని కోరుతూ సోదరి సోదరుడికి రాఖీ కట్టుతుంది. రాఖీ అంటే రక్షణ బంధంగా సోదరుడు ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ తనకు రక్షణగా అన్నా తమ్ముళ్లు ఉండాలని కోరుకుంటూ అక్కాచెల్లెళ్లు రాఖీ కడుతారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన నూతన సీఐ చౌదరి వీరయ్య

--గాంధారి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనకి
--సీఐ చౌదరి వీరయ్య



**సదాశివనగర్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సదాశివనగర్ సర్కిల్ సీఐ చౌదరి వీరయ్య శుక్రవారం సాయంత్రం గాంధారి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ని రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సీఐ స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది సీఐ చౌదరి వీరయ్యకు గౌరవ వందనం చేశారు .ఈ కార్యక్రమం లో ఏ ఎస్. ఐ ప్రకాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీలతో వెల్లివిరిసిన సోదరాభిమానం





**గాంధారి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు గాంధారి మండలంలోని గ్రామాలు, తండాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు అన్నదమ్ములకు రాఖీలు కట్టి ప్రేమాభిమానాలను చాటుకోగా.. అన్నదమ్ములు కానుకలు అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.లబనా సమాజంలో రక్షాబంధన్‌ను ప్రత్యేక సంప్రదాయాలతో నిర్వహించారు. సొంత అన్నదమ్ములకే కాకుండా తండాలోని ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. తండాలోని ప్రతి ఒక్కరినీ అన్నదమ్ములుగా భావిస్తూ ఈ సంప్రదాయాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్నారు.ఈ ఏడాది వివాహాలు, శుభకార్యాలు జరిగిన ఇళ్లలో మహిళలకు ప్రత్యేకంగా పూరీలు తయారు చేసి విందు ఏర్పాటు చేశారు. భోజనాల అనంతరం పోకలు, తమలపాకులు అందజేశారు. ఓ పాత్రలో గోధుమ గింజలు నాటి నీరు పోసి పెంచే మొక్కలను లబనా మాతృభాషలో 'జోర'గా పిలుస్తారు. మహిళలంతా కలిసి జోరను మధ్యలో ఉంచి సంప్రదాయ పాటలు ఆలపించారు.తండా నాయక్ నివాసంలో గ్రామస్థులు సమావేశమై సంప్రదాయ వాయిద్యాల నడుమ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. రక్షాబంధన్ వేడుకలు తండాల్లో సోదరభావం, ఐక్యతను చాటుతూ పండుగ శోభను సంతరించుకున్నాయి.

# రాఖీ అంటే రక్త బంధం కంటే ఆత్మీయ బంధానికి ప్రతీక

**అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మరింత బలపరిచే రక్షాబంధన్**

**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఆగస్టు 28:** రాఖీ అంటే కేవలం చేతికి కట్టే రంగురంగుల దారం కాదు... అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న అపారమైన ప్రేమకు, ఆప్యాయతకు, నమ్మకానికి ప్రతీక. రక్త సంబంధం ఉన్నవారికే కాదు, ఆత్మీయంగా దగ్గరైన మనుషుల మధ్య ఏర్పడే పవిత్రమైన బంధానికి కూడా రాఖీ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

రక్షాబంధన్ పండగ వచ్చిందంటే అన్నాచెల్లెళ్లకు ఒక ప్రత్యేకమైన అనుభూతి. చిన్ననాటి జ్ఞాపకాలు, కలిసి గడిపిన మధుర క్షణాలు, ఆటపాటలు, అలకలు, అనురాగాలు ఒక్కసారిగా కళ్లముందు మెదులుతాయి. దూరంగా ఉన్న అన్నయ్య కోసం చెల్లెలు ఎదురుచూడటం, చెల్లెలి ప్రేమతో అన్నయ్య తన చేతికి రాఖీ కట్టించుకోవడం ఈ పండుగ ప్రత్యేకత.

చెల్లెలు అన్నయ్య చేతికి రాఖీ కడుతూ, తన జీవితంలో ఎప్పుడూ తనకు అండగా ఉండాలని కోరుకుంటుంది. ఆ రాఖీని చేతికి కట్టించుకున్న అన్నయ్య మాత్రం... "ఏ పరిస్థితి వచ్చినా నీకు నేను తోడుగా ఉంటాను... నీ కష్టసుఖాల్లో నీ వెంటే నడుస్తాను" అనే భరోసాను ఇస్తాడు. అదే ఈ బంధంలోని గొప్పతనం. జీవితంలో ఎన్నో బంధాలు ఏర్పడతాయి, కొన్ని కాలంతో మారిపోతాయి. కానీ అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ మాత్రం కాలంతో పాటు మరింత బలపడుతుంది. చిన్నప్పుడు ఒకరితో ఒకరు గొడవపడినా, అలిగినా... అవసరం వచ్చినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆ అన్నయ్యే, ఆ చెల్లెలే. మాటల్లో చెప్పలేని ఆ అనుబంధాన్ని ఒక చిన్న రాఖీ దారం జీవితాంతం గుర్తుచేస్తుంది.

రాఖీ పండగ అంటే కేవలం ఒక సంప్రదాయం కాదు... ప్రేమకు ఇచ్చే గౌరవం, బాధ్యతకు చేసే ప్రతిజ్ఞ, నమ్మకానికి నిలువెత్తు రూపం. "నీకు నేను ఉన్నాను" అని అన్నయ్య చెల్లెలికి ఇచ్చే ధైర్యం... "నువ్వు నా అన్నయ్యవైనందుకు నేను అదృష్టవంతురాలిని" అని చెల్లెలు వ్యక్తం చేసే ప్రేమే రక్షాబంధన్ అసలైన సందేశం.

అందుకే రాఖీ అంటే చేతికి కట్టే దారం మాత్రమే కాదు... రెండు మనసులను కలిపే ఆత్మీయ బంధం. కాలం మారినా, దూరాలు పెరిగినా, పరిస్థితులు ఎన్ని మార్పులు తెచ్చినా చెదరని అన్నాచెల్లెళ్ల ప్రేమకు చిరస్థాయిగా నిలిచే పవిత్రమైన ప్రతీకే రక్షాబంధన్.

# కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి...

**పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, గండ్ర జ్యోతి**

**జయశంకర్ భూపాలపల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పాలనలో జరిగిన మోసాలు, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమం పై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఒ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.... సెప్టెంబర్ 2వ తేదీ నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు ఎంతవరకు అమలు చేశారో ప్రజలకు వివరించాలని, అమలుకు నోచుకోని హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో బాకీ కార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన తీరును ఎండగట్టాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఏం చేసిందో, ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని బాకీ కార్డుల ద్వారా తెలియజేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

**కరీంనగర్ :** ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగుల సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు గంగుల కమలాకర్‌తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కుటుంబ సభ్యులు, తదుపరి తరాల వారు కూడా రాఖీ వేడుకల్లో పాల్గొనడంతో గంగుల నివాసంలో పండుగ సందడి నెలకొంది. ప్రతి ఏటా రాఖీ పండుగ రోజున కుటుంబ సభ్యులంతా కలుసుకోవడం తమ ఆనవాయితీ అని సోదరీమణులు తెలిపారు.

# కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**కరీంనగర్ :** ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగుల సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు గంగుల కమలాకర్‌తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కుటుంబ సభ్యులు, తదుపరి తరాల వారు కూడా రాఖీ వేడుకల్లో పాల్గొనడంతో గంగుల నివాసంలో పండుగ సందడి నెలకొంది. ప్రతి ఏటా రాఖీ పండుగ రోజున కుటుంబ సభ్యులంతా కలుసుకోవడం తమ ఆనవాయితీ అని సోదరీమణులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్

చెట్టుకు కట్టిన రాఖీ మన బాధ్యతకు - ప్రకృతి మన భవిష్యత్తుకు గుర్తు
- క్లబ్ అధ్యక్షురాలు డా శరణ్య యాదవ్

**కమాన్ పూర్ :** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ రాఖీ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు గుర్తు మాత్రమే కాదని, మనకు ప్రాణవాయువును అందిస్తూ జీవనానికి ఆధారంగా నిలుస్తున్న ప్రకృతిని రక్షించాలనే బాధ్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమైన ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి, చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తున్నందుకు వాటిని కాపాడుతూ ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని, పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు.

# అన్నాచెల్లెళ్ల దృఢమైన బంధానికి చిహ్నం రక్షాబంధన్..

**యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు, ఆత్మీయ బంధానికి రక్షాబంధన్ పండుగ సజీవ ప్రతీక అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. రక్షాబంధన్ పండగను పురస్కరించుకొని అన్నాచెల్లెళ్ల అనురాగానికి, ఆత్మీయ బంధానికి

# సుభాష్‌రెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులతో సమావేశాలు నిర్వహించడం





గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని సూచించడం, అలాగే గతంలో బీబీపేట ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భారీగా విరాళం అందించిన విషయాలు

కామారెడ్డి జిల్లాకు "నేనున్నా" అనే భరోసా.. సుభాష్‌రెడ్డి

ఎవరు ఏది అడిగినా సాధ్యమైనంత మేరకు అండగా నిలుస్తున్న సేవా తత్వం అభివృద్ధి పనులకు

ముందుకొచ్చే మనసున్న వ్యక్తి

గ్రామాల అభివృద్ధి నుంచి విద్య, సామాజిక సేవల వరకు ప్రత్యేక ముద్ర

తీజ్ మహోత్సవంలో మరోసారి చాటిన ఆత్మీయత..

క్యాసంపల్లి తండా ఆలయ నిర్మాణానికి సహకారం హామీ

**కామారెడ్డి,టౌన్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** "ఏ సమస్య వచ్చినా చెప్పండి.. నేను ఉన్నాను" అనే భరోసాతో కామారెడ్డి జిల్లా ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, సామాజిక సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సేవా కార్యక్రమాల పట్ల ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజలు తమ అవసరాలను, గ్రామాల అభివృద్ధి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినప్పుడు సాధ్యమైనంత మేరకు స్పందిస్తూ ముందుకు రావడం ఆయన సేవా తత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.

కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ ప్రజలతో మమేకమవుతున్న సుభాష్‌రెడ్డి తాజాగా క్యాసంపల్లి తండాలో నిర్వహించిన బంజారా తీజ్ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మరోసారి తన ఆత్మీయతను చాటుకున్నారు.

తండా సర్పంచ్ ఆహ్వానం మేరకు తీజ్ మహోత్సవానికి తన మిత్రబృందంతో కలిసి హాజరైన సుభాష్‌రెడ్డికి బంజారా సోదర సోదరీమణులు ఘన స్వాగతం పలికారు. తీజ్ పండుగలో పాల్గొన్న ఆయన బంజారా సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని కొనియాడారు.

ప్రజలు అడిగితే.. "నేనున్నా" అంటున్న సుభాష్‌రెడ్డి

కామారెడ్డి జిల్లాలో ప్రజల అవసరాలు, గ్రామాల అభివృద్ధి అంశాలపై సుభాష్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఎవరైనా తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకువస్తే, సాధ్యమైన పరిష్కారం కోసం తనవంతుగా సహకరించేందుకు ముందుకు రావడం ఆయన ప్రత్యేకతగా ప్రజలు పేర్కొంటున్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని భావిస్తూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పలుమార్లు సూచించారు. సర్పంచులు తమ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అభివృద్ధి అంటే కేవలం ఒక భవనం నిర్మించడం మాత్రమే కాదని, విద్య, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ద్వారా గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలని సుభాష్‌రెడ్డి అభిప్రాయపడుతున్నారు.

విద్యారంగంలో ప్రత్యేక ముద్ర

విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న సుభాష్‌రెడ్డి తన స్వగ్రామ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చించి ప్రత్యేక గుర్తింపు పొందారు. బీబీపేటలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి సుమారు రూ. 6.5 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు అప్పట్లో వార్తా కథనాలు పేర్కొన్నాయి.

"తాను చదువుకున్న ప్రాంతానికి తిరిగి ఏదో ఒకటి చేయాలి" అనే ఆలోచనతో విద్యారంగానికి సహకరించడం ఆయన సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా విద్యాసంస్థలకు సహకరించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆలోచనతో ఆయన ముందుకు సాగుతున్నారని ప్రజలు చెబుతున్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా..

కామారెడ్డి జిల్లాలో గ్రామాలు అభివృద్ధి చెందితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని సుభాష్‌రెడ్డి అభిప్రాయపడుతున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచిస్తూ గ్రామాభివృద్ధిపై అవగాహన కల్పించే కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు.

గ్రామాల్లో కనీస అవసరాలు, మౌలిక సదుపాయాలు, విద్య, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించడం గ్రామాభివృద్ధిపై ఆయనకు ఉన్న దృష్టిని తెలియజేస్తోంది.

ఒక గ్రామం అభివృద్ధి చెందితే ఒక కుటుంబం కాదు.. మొత్తం గ్రామ సమాజం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో సుభాష్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఆయనను అభిమానించే వారు చెబుతున్నారు.

తండా ప్రజల కోరికకు వెంటనే స్పందన

క్యాసంపల్లి తండాలో జరిగిన తీజ్ మహోత్సవం సందర్భంగా కూడా ఇదే సేవా దృక్పథం మరోసారి కనిపించింది. తండా ప్రజలు తమ కులదైవ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సహకరించాలని సుభాష్‌రెడ్డిని కోరారు.

ప్రజల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన ఆలయ నిర్మాణం పూర్తయ్యేందుకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు.

తమ ఆధ్యాత్మిక విశ్వాసాలకు సంబంధించిన అంశాన్ని సుభాష్‌రెడ్డి గౌరవించి వెంటనే స్పందించడంతో తండా ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. తీజ్ పండుగకు హాజరు కావడంతో పాటు ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని ప్రకటించడం ఆయనపై తండా ప్రజల్లో మరింత ఆత్మీయతను పెంచింది.

బంజారా సంస్కృతి పరిరక్షణకు పిలుపు

తీజ్ మహోత్సవంలో సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఆ సమాజానికి గొప్ప వారసత్వ సంపద అని అన్నారు.

పూర్వీకులు అందించిన సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువత తమ సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని భావితరాలకు అందించాలని సూచించారు.

"మన సంస్కృతి మన గౌరవం.. మన సంప్రదాయం మన బలం.. మన వారసత్వాన్ని కాపాడటం మన బాధ్యత" అనే సందేశాన్ని ఆయన అందించారు.

తీజ్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న బంజారా ఆడపడుచులను అభినందించిన ఆయన, ఇలాంటి సంప్రదాయ పండుగలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

సేవే లక్ష్యంగా.. అభివృద్ధే ఆలోచనగా

సుభాష్‌రెడ్డి సేవా కార్యక్రమాలను పరిశీలిస్తే విద్య నుంచి గ్రామాభివృద్ధి వరకు, సామాజిక అవసరాల నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాల వరకు తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వస్తున్న తీరు కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.

గతంలో కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి.

ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, అవసరమైనప్పుడు స్పందించడం, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించడం వంటి చర్యలతో ఆయనకు జిల్లాలో ప్రత్యేకమైన ప్రజా సంబంధాలు ఏర్పడ్డాయని అభిమానులు పేర్కొంటున్నారు.

అభివృద్ధి విషయంలో ముందడుగు

కామారెడ్డి జిల్లాలో ఏ ప్రాంతం నుంచి వచ్చినా అభివృద్ధి అవసరాలపై చర్చించేందుకు సుభాష్‌రెడ్డి అందుబాటులో ఉండటం ప్రజలకు భరోసా కలిగిస్తోందని పలువురు అంటున్నారు.

"సమస్య చెప్పండి.. పరిష్కారానికి నా వంతు ప్రయత్నం చేస్తా" అనే ధోరణితో ఆయన ముందుకు సాగుతున్నారని అభిమానులు చెబుతున్నారు. దీంతో వివిధ గ్రామాల ప్రజలు, సర్పంచులు, యువత, విద్యార్థులు తమ అవసరాలను ఆయన దృష్టికి తీసుకువస్తున్నారు.

ప్రజలు కోరిన ప్రతిదీ వెంటనే సాధ్యం కాకపోయినా, ప్రజల మాట వినడం, అవసరాన్ని అర్థం చేసుకోవడం, సాధ్యమైన చోట తనవంతు సహాయం చేయడానికి ముందుకు రావడం సుభాష్‌రెడ్డి సేవా తత్వంలో ప్రత్యేకతగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

కామారెడ్డి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే సంకల్పం

కామారెడ్డి జిల్లా మరింత అభివృద్ధి చెందాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందాలని సుభాష్‌రెడ్డి ఆకాంక్షిస్తున్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, దాతలు, యువత కలిసి పనిచేస్తేనే జిల్లా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు.

ప్రత్యేకంగా యువత విద్య, ఉపాధి, సామాజిక సేవ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ.. ప్రజల పట్ల ఆత్మీయత.. సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి.. అవసరమైన చోట తనవంతు సహాయం అందించాలనే సంకల్పం.. ఇవన్నీ సుభాష్‌రెడ్డి సేవా ప్రయాణంలో ప్రత్యేకంగా నిలుస్తున్నాయని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు.

"నేనున్నాననే భరోసా"తో ప్రజలకు దగ్గరగా

క్యాసంపల్లి తండా తీజ్ మహోత్సవం సందర్భంగా మరోసారి ప్రజలతో మమేకమైన సుభాష్‌రెడ్డి, కులదైవ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇవ్వడంతో తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

తీజ్ పండుగలో పాల్గొని బంజారా సంస్కృతిని గౌరవించడం ఒకవైపు కాగా, తండా ప్రజల అభ్యర్థనకు స్పందించి ఆలయ నిర్మాణానికి అండగా నిలుస్తానని ప్రకటించడం మరోవైపు ఆయన సేవా దృక్పథాన్ని చాటిందని ప్రజలు పేర్కొన్నారు.

ప్రజలు ఏది అడిగినా సాధ్యమైన మేరకు సహాయం చేయాలనే ఆలోచన.. అభివృద్ధి కోసం ముందడుగు వేయాలనే సంకల్పం.. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలనే సేవా భావం.. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష.. ఇవే తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సేవా ప్రస్థానానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయి.

"ప్రజల కోసం.. అభివృద్ధి కోసం.. కామారెడ్డి జిల్లా ప్రగతి కోసం.. ఎల్లప్పుడూ ముందుండాలనే సంకల్పంతో సుభాష్‌రెడ్డి" తీజ్ మహోత్సవంలో ఆయన ఇచ్చిన ఆత్మీయ సందేశం, ఆలయ నిర్మాణానికి ఇచ్చిన హామీతో క్యాసంపల్లి తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తండా ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ఆత్మీయంగా స్వీకరించి, తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# గృహనిర్మాణాల కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు గుడిసెల సర్వేను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం గృహ నిర్మాణ శాఖ, డిఆర్డీఓ, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, మున్సిపాలిటీ వారీగా మంజూరైన ఇళ్లు, నిర్మాణాల పురోగతి, పెండింగ్‌లో పనులు, గుడిసెల సర్వే తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాకు 4,562 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 851 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ముఖ్యంగా ఆర్‌సీసీ, రూఫ్ లెవెల్ దశల్లో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సెప్టెంబర్ 15 నాటికి నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భూపాలపల్లి మండలంలో అదనంగా 200 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు, భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 1,100 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాని ఇళ్ల విషయంలో నిధుల సమస్య, లబ్ధిదారుల అనాసక్తి, సాంకేతిక లేదా ఇతర కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని స్పష్టంచేశారు. లబ్ధిదారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన పేదలంద రికీ ఇండ్లు మంజూరుకు ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు గుడిసెల సర్వేను పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాల ని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి అర్హత కలిగిన కుటుంబం మిగిలిపోకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని



సూచించారు. భాస్కర్ గడ్డ 2బీహెచ్‌కే లేఅవుట్‌లో సీవరేజ్, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఈ నెల 31వ తేదీ సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి అవసరమైన పూర్తి వివరాలు, నిర్మాణాల పురోగతి, పెండింగ్ అంశాలు, లక్ష్యాల సాధనపై నివేదికలను సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, పీఆర్ ఈఈ విద్యా సాగర్,శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు, అన్ని మండలాల ఎంపిడిఓలు, గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్** మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మంత్రి పొన్నం ప్రభాకర్ కి, వారి కుటుంబ సభ్యులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి సీతక్క రాఖీ కట్టి మంత్రి పొన్నం ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా కమిషన్ చైర్మన్, మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మేకలు, గొర్రెల అభివృద్ధి సహకార చైర్మన్ సరిత తిరుపతయ్య యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

## సెప్టోలెసెంట్ అంటే ఎవరు?

**డాక్టర్. డి.సి.తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్**

**కరీంనగర్ :** డాక్టర్. డి.సి.తిరుపతిరావు మాట్లాడుతూ సెప్టోలెసెంట్ అంటే 70 సంవత్సరాలు దాటిన పురుషుడు లేదా మహిళ, కానీ సంప్రదాయ పద్ధతిలో వృద్ధాప్యాన్ని అంగీకరించకుండా, జీవితం పట్ల ఉత్సాహంతో, ప్రత్యేకమైన జీవనశైలిని ఎంచుకునే వ్యక్తి. వారి లక్షణాలు ఇవి: వారు ఎప్పుడూ చురుకుగా ఉంటారు. ఉద్యోగం చేయవచ్చు, చదువుకోవచ్చు, లేదా తమను ఆలోచింపజేసే, ఉపయోగకరంగా అనిపించే ఏదైనా కొత్త కార్యక్రమాన్ని సృష్టించుకోవచ్చు.వారికి కనీసం ముగ్గురు మంచి స్నేహితులు ఉంటారు. వారితో కాఫీ, నీరు లేదా వైన్ తాగుతూ తరచూ కలుసుకుంటారు.వారు విలాసాలకు దూరంగా ప్రయాణిస్తూ కొత్త ప్రదేశాలు, సంస్కృతులను అనుభవిస్తారు. అయితే జీవితంలోని మంచి విషయాలను ఆస్వాదించడం మాత్రం మానరు. జీవిత భాగస్వామి, పిల్లలు, మనవలు-మనవరాళ్లు మరియు బంధువులతో ప్రేమ, గౌరవం, పరస్పర సహకారంతో కూడిన సంబంధాలను కొనసాగిస్తారు.వారు ఆశావాదులు, ఉత్సాహవంతులు. ఎప్పుడూ ఒక కొత్త ప్రాజెక్ట్ లేదా లక్ష్యాన్ని మనసులో ఉంచుకొని జీవితంలో నిలిచిపోకుండా ముందుకు సాగుతారు.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు. అనారోగ్యాలను జీవితంలో భాగంగా స్వీకరిస్తారు. రోజుకు కనీసం 20 నిమిషాలు నడుస్తారు మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటారు.చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కుంటారు. అది పుట్టినరోజు కావచ్చు, ఒక వేడుక కావచ్చు, ఇష్టమైన సీరీస్ కావచ్చు లేదా కొత్త రోజు కావచ్చు. ప్రతి రోజుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతారు.రోజంతా తమకు లభించే మంచి విషయాల పట్ల కృతజ్ఞతతో ఉంటారు. ఇతరులకు మేలు చేయడానికి ప్రయత్నిస్తారు.ప్రతిరోజూ చిరునవ్వుతో ఉంటారు. ఎందుకంటే ఇతరులు గమనించని, మెచ్చుకోని ఎన్నో అందమైన విషయాలను వారు ఆస్వాదిస్తారు.తమ వద్ద లేని వాటి గురించి బాధపడకుండా, ఉన్న వాటితో సంతోషంగా జీవిస్తారు. అందుకే వారు తమను తాము కోటీశ్వరుల్లా భావిస్తారు.నేను మిమ్మల్ని కూడా ఒక సెప్టోలెసెంట్‌గా మారమని ఆహ్వానిస్తున్నాను.ఈ రోజుల్లో వృద్ధాప్యాన్ని ఆపడం అసాధ్యం. కానీ వృద్ధాప్యాన్ని హుందాగా, గౌరవప్రదంగా స్వీకరించడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది అని డాక్టర్. డి.సి.తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ అన్నారు

## రాఖీ కట్టిన కార్మిక మహిళలు.. కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్ రెడ్డి

**గోదావరిఖని :** రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డి గారికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళలు, కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దిగువ యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా, బక్కి కిషన్, కృష్ణస్వామి, చొప్పరి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, మేకల రామస్వామి, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం, రౌతు గణేష్, రిషి, మామిడాల రాము, బోడకుంట వెంకటలక్ష్మి, కడార్ల శ్రీధర్, బండి రాజు, దిడ్డి కుమార్, కొండ సురేష్, నిజం, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన పరుగుల రాణి.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న నల్లవెల్లి ఆనంది బంగారు పతకం సాధించారు. హనుమకొండ జేఎన్ఎం స్టేడియంలో 12 తెలంగాణ స్టేట్ మీట్ సౌత్ జోన్ ఆథెనెటిక్ ఛాంపియన్షిప్ 18 ఇయర్స్ విభాగంలో 400 మరియు 200 మీటర్స్ రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించి సెప్టెంబర్ నెల పాండిచేరిలో జరిగే సౌత్ జోన్ నేషనల్ మీట్ కు నల్లవెల్లి ఆనంది ఎంపికైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి కోచ్ సుబ్బారావుఆనందిని అభినందించినారు. ఏఎంసీ చైర్మన్ వైనాల రాజులైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యుడు లయన్ జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనుబంధాల బంధం... రాఖీ ఘనంగా రాఖీ వేడుకలు.

**కమాన్ పూర్ :** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ కమాన్ పూర్ మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్దిపల్లె తదితర గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చి ఆయా గ్రామాల్లోని తమ సోదరులకు రాఖీలు కట్టారు. దీంతో సోదరులు తమ చెల్లెలకు అక్కలకు దక్షిణ సమర్పించారు. దీంతోపాటు గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. అలాగే తమ తమ బంధువుల సోదరుల గ్రామానికి వెళ్లేందుకు బస్సులు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడి ఓ ప్రియాంక, ఎంపీ ఓ సౌమ్య, గిదవార్ స్రవంతి, సర్పంచులు పల్లె మాధవి నారాయణ, బంగారు కళ్యాణి మహేష్, పోల్ దాసరి వనిత సాయికుమార్, తదితరులు తమ సోదరులకు రాఖీలు కట్టారు.

## రోప్ స్కిప్పింగ్‌లో పారమిత విద్యార్థుల సత్తా

**కరీంనగర్ :** హైదరాబాద్ అల్మాస్‌గూడలో ఈ నెల 23న తెలంగాణ రోప్ స్కిప్పింగ్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్‌లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-10 విభాగంలో 3వ తరగతి విద్యార్థి సి.హెచ్. ఈశ్వర సాయి, అండర్-8 విభాగంలో 2వ తరగతి విద్యార్థి డి. నిఖిల్ బంగారు పతకాలు సాధించగా, అదే విభాగంలో ఎం. శ్రేయాన్స్ కాంస్య పతకం సాధించాడు. విజేతలను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీతో పాటు పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## బిజినెస్

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..

### సెన్సెక్స్ 330 పాయింట్లు లాభం



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 330 పాయింట్లు లాభపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 84 పాయింట్లు లాభపడింది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 245.56 పాయింట్ల లాభంతో 77,191.80 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. నిఫ్టీ కూడా 54.20 పాయింట్ల లాభంతో 24,147.50 వద్ద ప్రారంభమైంది. రోజంతా 76,988.22 నుంచి 77,357.97 పాయింట్ల మధ్య కదలాడింది. చివరకు సెన్సెక్స్ 330.92 పాయింట్లు (0.43%) లాభంతో 77,264.51 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 84.80 పాయింట్లు (0.43%) లాభంతో 24,175.65 వద్ద ముగిసింది. ఐటీ స్టాక్స్ శుక్రవారం భారీ లాభాల్లో కొనసాగాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.51 % లాభపడింది. టీసీఎస్ 4.09 %, ఇన్ఫోసిస్ 3.34%, టెక్ మహీంద్రా 3.18%, హెచ్‌సీఎల్ టెక్ అడ్వాన్సింగ్ 2.68%, టైటాన్ 1.17%, ఎటర్నల్ 1.16%, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకులు 1.12% లాభపడ్డాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతి సుజుకీ, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 88.30 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర 4603 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### ఓలా నుంచి కొత్త స్కూటర్..

### సింగిల్ ఛార్జ్‌తో 301ఎం



**దిల్లీ:** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ దేశీయ విపణిలోకి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. మాస్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ఎస్1జడ్ మోడల్‌ను లాంచ్ చేసింది. సొంతంగా అభివృద్ధి చేసిన భారత్ సెల్ ఎల్ఎఫ్‌పీ టెక్నాలజీని ఇందులో వినియోగించారు. దీన్ని ఓలా తన గిగా ఫ్యాక్టరీలో తయారు చేసింది. తక్కువ ధరలో, అధిక రేంజ్ స్కూటర్‌ను అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ స్కూటర్ రెండు వేరియంట్లలో లభ్యమవుతుంది. 3.1ెఔష్ట్ర, 5.1ెఔష్ట్ర బ్యాటరీ ప్యాక్‌లతో లభిస్తుంది. చిన్న బ్యాటరీ వేరియంట్ ధర రూ.79,999 (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 179 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. ఇక 5.1ెఔష్ట్ర బ్యాటరీ వేరియంట్ రూ.99,999కి లభ్యమవుతుంది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 301 కిలోమీటర్లు ప్రయాణించొచ్చని కంపెనీ పేర్కొంది. మొత్తం నాలుగు రంగుల్లో లభిస్తుంది. భారత్ సెల్ ఎల్ఎఫ్‌పీ టెక్నాలజీని ఇన్‌హౌస్‌లో అభివృద్ధి చేయడం ద్వారా బ్యాటరీ ఖర్చును గణనీయంగా తగ్గించగలిగామని ఓలా పేర్కొంది. అలాగని, ఇతర అంశాల్లో రాజీ పడకుండా తక్కువ ధరలో ఎస్1జడ్‌ను తీసుకొచ్చినట్లు తెలిపింది. 3.1ెఔష్ట్ర బ్యాటరీ వేరియంట్ కలిగిన స్కూటర్లను ఈ ఏడాది డిసెంబర్ నుంచి, పెద్ద బ్యాటరీ కలిగిన స్కూటర్లను వచ్చే ఏడాది మార్చి నుంచి డెలివరీ చేస్తామని తెలిపింది. మూవ్ ఓఎస్ 5తో ఈ స్కూటర్ పనిచేస్తుంది. క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ మోడ్, జీపీఎస్, ఓటీఏ ద్వారా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, జియో, ట్రైమ్, మోడ్ ఫెన్సింగ్ వంటి సదుపాయాలు ఇందులో ఉన్నట్లు ఓలా పేర్కొంది.

# పండుగ సీజన్‌లో చక్కెర ధర పైపైకి..

## క్విక్ కామర్స్ యాప్‌లలో చక్కెర కొనుగోలుపై పరిమితులు!



**న్యూఢిల్లీ :** విపరీతంగా పెరుగుతున్న చక్కెర ధరలు రానున్న పండుగ సీజన్‌లో ప్రజలకు తీపిని దూరం చేయనున్నాయి. పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు స్వీట్లు, ఇతర సాంప్రదాయ వంటకాల కోసం చక్కెరను నిల్వ చేసుకుంటుండంతో దాని డిమాండ్ పెరగనున్నది. అయితే ఒకవైపు చక్కెర కోసం అధిక ధరను చెల్లిస్తున్న వినియోగదారులు మరోవైపు ఫాస్ట్-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, ఆఫ్‌లైన్ రిటైలర్లు చక్కెర కొనుగోళ్లపై పరిమితులు విధించడంతో కొరతను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతున్నది. జెప్టో, బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లు కొన్ని చక్కెర ఉత్పత్తులపై పరిమాణ పరిమితులను విధించినట్టు తెలుస్తున్నది. ఉత్పత్తులు, ప్లాట్‌ఫారాలను బట్టి ఈ పరిమితులు మారుతున్నాయి. చక్కెర వినియోగం పెరుగుతుందని భావిస్తున్న తరుణంలోనే దాని ధరలు భారీగా పెరిగి వినియోగదారులు, చిల్లర వ్యాపారులపై ఒత్తిడిని పెంచుతుండటంతో ఈ పరిమితులు విధించినట్టు తెలుస్తున్నది. కొనుగోలుపై ఉన్న ఆంక్షలు భౌతిక రిటైల్ రంగానికి కూడా విస్తరించాయి. డిమార్ట్, రిలయన్స్ వంటి పెద్ద ఆఫ్‌లైన్ రిటైల్ చైన్‌లకు చెందిన కొన్ని స్టోర్లలో ఒక్కో కస్టమర్‌కు చక్కెర కొనుగోళ్లను సుమారు 2-3 కిలోలకు పరిమితం చేశాయి.

**ప్రభుత్వ చర్యలు**

చక్కెర ధరల పెరుగుదల నేపథ్యంలో సరఫరాను మెరుగుపరచడానికి, నిల్వలను అక్రమంగా దాచి ఉంచడాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దిగుమతి చేసుకున్న ముడి చక్కెరను శుద్ధి చేసిన చక్కెరగా మార్చి, దేశీయ మార్కెట్లో విక్రయించడానికి దిగుమతిదారులకు మరింత సమయం ఇస్తూ ప్రభుత్వం ముడి చక్కెరపై సుంకం లేని దిగుమతులకు సంబంధించిన నిబంధనలను సవరించింది. ఈనెల 20న జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు టారిఫ్-రేట్-కోటా కింద 10 లక్షల టన్నుల ముడి చక్కెరను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. ధరలపై ఒత్తిడి ఉన్న తరుణంలో దేశీయ మార్కెట్లోకి అదనపు చక్కెరను తీసుకురావడమే సుంకం లేని దిగుమతి వెసులుబాటు లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**36,000 కోట్ల చక్కెర కుంభకోణం: విపక్షాలు**

పండుగ సీజన్‌లో చక్కెర ధరలు పెరుగడం వల్ల నిల్వదారులు, బ్లాక్‌మార్కెటర్లకు లబ్ధి చేకూర్చేలా రూ.36,000 కోట్ల చక్కెర కుంభకోణానికి మోదీ ప్రభుత్వం సహకరించిందని విపక్షాలు గురువారం ఆరోపించాయి. చక్కెర కొరత గురించి ఏప్రిల్ నెలలోనే ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండిపోవడం వల్లే చక్కెర ధరలు కిలోరూ రూ.40 నుంచి రూ.75కు పెరిగాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఆగస్టు, నవంబర్ మధ్య దేశంలో సుమారు 1.20 కోట్ల టన్నుల చక్కెర వినియోగం ఉంటుందని అంచనా అని, ఈ పరిస్థితుల్లో ప్రజలు కిలోకు కనీసం అదనంగా రూ.30 చెల్లించాల్సి వస్తుందని విపక్షాలు పేర్కొన్నాయి

# త్వరలో జియో ఐపీఓ.. సెబీ నుంచి గ్రీన్ సిగ్నల్



**దిల్లీ:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్ సేవల విభాగం జియోప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఐపీఓకు సంబంధించి మరో కీలక ముందుడుగు పడింది. ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి కంపెనీ అనుమతి పొందింది. సుమారు 4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.37,700 కోట్లు) సమీకరించే అవకాశం ఉంది. దీంతో దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా జియో రికార్డు సృష్టించనుంది. జియో ప్లాట్‌ఫామ్స్ జూన్‌లోనే ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థకు ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఆగస్టు 28న సెబీ తుది పరిశీలన పొందింది. పబ్లిక్ ఇష్యూకు సెబీ పచ్చజెండా ఊపిన నేపథ్యంలో నియంత్రణ సంస్థల నిబంధనలకు లోబడి నిధులు సమీకరణకు సన్నాహాలు ప్రారంభించొచ్చు. డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (఑ఎ౅ా) ప్రకారం.. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 27 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. మొత్తం ఈక్విటీలో 2.9 శాతం మేర వాటాను తగ్గించుకోనుంది. కొన్నేళ్లుగా జియో ఐపీఓ కోసం మదుపర్లు, మార్కెట్ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కంపెనీ 137 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ వద్ద సుమారు రూ.37,700 కోట్లు సమీకరించొచ్చని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఐపీఓ చరిత్రలో అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ప్రస్తుతం హ్యుందాయ్ మోటార్ పేరిట రూ.27వేల కోట్ల ఐపీఓ రికార్డు ఉంది. త్వరలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ కూడా మెగా ఐపీఓకు సన్నద్ధమవుతోంది. సుమారు రూ.30వేల కోట్లు సమీకరించనుంది. జియోలో 2020లో మెటా రూ.43,574 కోట్లు (9.99 శాతం వాటా), గూగుల్ రూ.33,737 కోట్లు (7.73 శాతం వాటా) పెట్టుబడిగా పెట్టాయి. వ్యూహాత్మక పెట్టుబడిదారుల నుంచి మరో రూ.74,745 కోట్లు జియో సమీకరించింది.

## అదే కొలంబో టెస్టులో కోహ్లీ ఉండుంటే..

# ఫలితం మరోలా..: మహ్మద్ కైఫ్



**ఇంటర్నెట్ డెస్క్:** ఒక్క రోజులో నాలుగు వికెట్లను తీయలేక ఇబ్బంది పడిన భారత బౌలర్లు శ్రీలంకతో (×చీఌ ఙం ౚా) రెండో టెస్టును డ్రా చేసుకోవాల్సి వచ్చింది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో పర్సంటేజీ కూడా తగ్గిపోయింది. ప్రత్యర్థికి ఫాలో ఆన్ ఇచ్చినా గిల్ సరైన వ్యూహాలను అమలు చేయలేదని విమర్శలు వచ్చాయి. లంక బ్యాటర్ సోనాల్ దినుషను అడ్డుకోవడంలో టీమ్ఇండియా విఫలమైందని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఆక్షేపించాడు. అదే విరాట్ కోహ్లీ అక్కడుంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించాడు.

**మహిళల క్రికెట్‌లో అనయ బంగర్‌ను ఎలా ఆడిస్తారు?: కాప్ తీవ్ర అభ్యంతరం**

"టెస్టు క్రికెట్ ఆడటం అందరికీ సూట్ కాదు బాస్.. ఇది సుదీర్ఘమైన ఫార్మాట్ గేమ్. బౌలింగ్ ఎటాక్‌ను కొనసాగిస్తూనే ఉండాలి. ఎందుకో.. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడుంటే తప్పకుండా భారత్ విజయం సాధించేదేమో అనిపించింది. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ జట్టు సహచరుల్లో ఉత్సాహాన్ని నింపుతాడు. ఈ మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తూ ఉంటే చాలు ఫలితం దక్కుతుందని.. బంతి బాగా తిరుగుతుంది కాబట్టి వికెట్ వస్తుందనుకొని తేలిగ్గా తీసుకున్నట్టుగా అనిపిస్తోంది. మన ఎనర్జీ లెవల్స్ తగ్గుతున్నప్పుడు విరాట్ (ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ) ఉండుంటే.. ప్రతి ఒక్కరినీ ఉత్సాహపరిచేవాడు. ప్రత్యర్థులపై మాటలతో రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోన్న సర్ఫరాజ్, యశస్వి జైస్వాల్‌ను ఇంకా ప్రోత్సహించేవాడు. సోనాల్‌నూ కోహ్లీ వెంటాడేవాడు. కానీ, ఈ జట్టులోని ఆటగాళ్లు మాత్రం కుమార వంటి లోయర్ ఆర్డర్ బ్యాటర్‌ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడం చూశాం" అని కైఫ్ అన్నాడు.

**ఒత్తిడి పడలేదు..**

"ఈ మ్యాచ్‌లో సోనాల్‌నే (ూశీఝశ్రీ ఎఱఅబంష్ట్ర) ఔట్ చేయాలి. అతడు చాలా ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. లాహిరు కుమారతో తమ భాషలో 'వాళ్ల ముఖాలు చూడు' అని భారత ప్లేయర్లను అంటున్నట్లుగా ఓ వీడియో చూశా. ఓ వైపు టెయిలెండర్లు మాత్రమే ఉన్నా.. సోనాల్ మాత్రం ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా కనిపించాడు. మనవాళ్ల స్లెడ్జింగ్ అసలు అతడిపైనే జరిగినట్లు అనిపించలేదు. ఎంతసేపూ కుమార, ప్రభాత్ జయసూర్యనే లక్ష్యం చేసుకోవడం కనిపించింది. అలాగే, పెద్ద ప్లేయర్ అతడికి దగ్గరగా తిరుగుతూ మానసికంగానూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. మొన్నటి వరకూ విరాట్ కోహ్లీ, రోహిత్, అశ్విన్, ధోని.. ఇలాంటి ప్లేయర్లను దగ్గరగా చూస్తే ప్రత్యర్థి కుర్రాళ్లు కాస్త కంగారు పడేవారు. ఒత్తిడి పెంచుకొనేవాళ్లు. ఎందుకో.. ఈసారి అలాంటి పరిస్థితిని మనం కోల్పోయామని అనిపించింది" అని కైఫ్ వెల్లడించాడు.

## భారత్‌కు 8వ స్థానం

**వెవ్రె (బెల్జియం) :** హాకీ ప్రపంచకప్‌లో సెమీస్ చేరడంలో విఫలమైన భారత హాకీ జట్టు వర్గీకరణ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. ఏడో స్థానం కోసం జరిగిన పోరులో భారత్.. బెల్జియం చేతిలో ఓడి 8వ స్థానంతో టోర్నీని ముగించింది. పెనాల్టీ షూటౌట్ ద్వారా ఫలితం తేలిన మ్యాచ్‌లో భారత్.. 3-4 (3-3)తో బెల్జియంకు తలొంచింది. తొలి క్వార్టర్ ఆరో నిమిషంలోనే అభిషేక్ గోల్ బోణీ కొట్టినా రెండో క్వార్టర్‌లో బెల్జియం తరఫున రొమెన్ డువెకొట్ (22వ నిమిషంలో), ఆ మరుసటి నిమిషమే హ్యూగో లబోచెరె గోల్‌తో బెల్జియం 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ రెండో అర్ధం ఆరంభమయ్యాకే హర్మన్‌ప్రీత్ గోల్‌తో స్కోర్లు సమమయ్యాయి. అయితే నాలుగో క్వార్టర్‌లో మొదలయ్యాక నికోలస్ గోల్ కొట్టాడు. ఆట మరో 30 సెకన్లలో ముగుస్తుందనగా భారత్‌కు దొరికిన పెనాల్టీని హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. షూటౌట్‌లో భారత్.. 3 గోల్స్ చేయగా బెల్జియం నాలుగు గోల్స్ కొట్టింది.



## స్పోర్ట్స్

### నిప్పులు చెరిగిన ఆర్చర్, రాబిన్సన్..

### లార్డ్స్ టెస్టులో

### 110కే పాకిస్థాన్ ఆలౌట్..!



లార్డ్స్‌లో జరుగుతున్న రెండో టెస్టులోనూ పాకిస్థాన్ బ్యాటర్లు తేలిపోయారు. ఇంగ్లండ్ పేసర్లు ఓలీ రాబిన్సన్(4-11), జోఫ్రా ఆర్చర్(3-26)లు నిప్పులు చెరగడంతో రెండో రోజు పాక్ ఆటగాళ్లు క్రీజులో నిలవలేకపోయారు. ఓపెనర్ అజాన్ అవైస్(46)కు సహకరించే వాళ్లు కరువయ్యారు. చివరి బ్యాటర్ అబ్బాస్(3)ను ఆర్చర్ ఔట్ చేయడంతో 110 పరుగలకే ఆ జట్టు ఆలౌటైంది. వెంటనే అంపైర్లు టీ బ్రేక్ ప్రటించగా.. సమిష్టి వైఫల్యం కారణంగా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు వెనుకంజలో ఉంది పాక్. తొలి టెస్టులో భారీ విజయంతో జోరుమీదున్న ఇంగ్లండ్ లార్డ్స్‌లోనూ పట్టుబిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 290కే ఆలౌటైన ఆతిథ్య జట్టుకు బౌలర్లు మంచి ఆధిక్యాన్ని అందించారు. దాంతో, ఆతిథ్య జట్టును మూడొందలలోపే కట్టడి చేశామని సంబురపడిన పాక్ సంతోషం ఆవిరైంది. ఓపెనర్ షాన్ మసూద్(1) వికెట్‌తో ఇంగ్లండ్‌కు జోఫ్రా ఆర్చర్(3-26) తొలి బ్రేకివ్వగా.. ఆపై ఓలీ రాబిన్సన్(4-11) వికెట్ల వేటతో భయపెట్టాడు. మరో ఎండ్‌లో జోష్ టంగ్(2-27) సైతం విజృంభించి ఫామ్‌లోలేని బాబర్ ఆజాం(8)ను వెనక్కి పంపాడు. అంతే.. 30 పరుగులకే మూడు వికెట్లు పడ్డాయి. కష్టాల్లో పడిన పాక్‌ను రాబిన్సన్, ఆర్చర్ మరింత దెబ్బతీయగా.. తర్వాతి ఆటగాళ్లు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఓపెనర్ అజాన్ అవైస్(46) మినహా క్రీజునంటుకొని పోరాడే బ్యాటర్ కరువవ్వడంతో పాక్ ఇన్నింగ్స్ 110 వద్ద ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో పర్యాటక జట్టు 180 పరుగులు వెనకబడింది. పాక్ కుప్పకూలడంతో ఇంగ్లండ్ టీ బ్రేక్ అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలెట్టనుంది.

## నైజాంలో 'ఇరుముడి' కలెక్షన్ల సునామీ.. రవితేజ కెరీర్‌లో మరో భారీ హిట్!



మాస్ మహారాజా రవితేజ హీరోగా, విలక్షణ దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. భిన్నమైన కథాంశంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచి మంచి స్పందన అందుకుంటూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలోని కొన్ని సన్నివేశాలపై వివాదం కొనసాగుతున్నప్పటికీ.. కలెక్షన్ల జోరుపై మాత్రం దాని ప్రభావం ఏమాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా తెలంగాణలోని నైజాం మార్కెట్‌లో 'ఇరుముడి' తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. తొలి వారంలోనే తెలంగాణ వ్యాప్తంగా రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడు రోజుల ముగిసేసరికి నైజాం ఏరియాలో సుమారు రూ.26 కోట్లకు పైగా డిస్ట్రిబ్యూటర్ షేర్ వచ్చినట్లు సమాచారం.తెలంగాణ టూరిజం సాధారణ వర్కింగ్ డే అయిన ఏడో రోజున కూడా తెలంగాణలో దాదాపు రూ.3 కోట్ల మేర వసూళ్లు నమోదు కావడం సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న లాంగ్ వీకెండ్ 'ఇరుముడి'కి మరింత కలిసొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆదివారం వరకు అదనంగా భారీ వసూళ్లు రాబట్టే అవకాశం ఉండటంతో, తెలంగాణలో రూ.70 కోట్ల గ్రాస్ మార్కును చేరుకోవడంపై అంచనాలు పెరుగుతున్నాయి. 'ధమాకా' తర్వాత రవితేజ కెరీర్‌లో ఈ స్థాయిలో మాస్ రీచ్, కలెక్షన్ల జోరు కనిపిస్తున్న చిత్రం 'ఇరుముడి' అని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. రవితేజ ఎనర్జీ, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర నటనతో పాటు శివ నిర్వాణ దర్శకత్వం సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇక సినిమాలోని 'మల్లెపూల పల్లకి' పాట చార్ట్‌బస్టర్‌గా మారి ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్, ఇతర ప్రాంతాల్లోనూ సినిమాకు మంచి ఆదరణ లభిస్తున్నప్పటికీ.. నైజాం మార్కెట్‌లో నమోదవుతున్న రికార్డు స్థాయి వసూళ్లు ప్రత్యేకంగా చర్చనీయాంశమయ్యాయి. ఇప్పటికే పలు థియేటర్లలో హౌస్‌ఫుల్ ప్రదర్శనలతో దూసుకుపోతున్న 'ఇరుముడి'.. ఈ లాంగ్ వీకెండ్ ముగిసే నాటికి ఇంకెన్ని కొత్త రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. రవితేజ అభిమానులు మాత్రం ఈ విజయాన్ని ఫుల్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

## అక్కినేని నాగార్జున బర్త్‌డే స్పెషల్.. 'కింగ్ 100' టైటిల్ గ్లింప్స్ అప్‌డేట్

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.వీశీజఆవం నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్... రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



## 'రేస్ 4'లో ఆమిర్ ఖాన్.. 'ధూమ్ 3' దర్శకుడితో భారీ యాక్షన్ థ్రిల్లర్?



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచర్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## రాఖీ యాడ్ వివాదం.. ట్రోలర్స్‌కి మరోసారి కౌంటరిచ్చిన కృతి సనన్



రాఖీ పర్వదినం సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఓ ఆభరణాల ప్రకటన సోషల్ మీడియాలో ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ యాడ్‌లో కృతి ధరించిన దుస్తులు, అలాగే పెంపుడు కుక్కకు రాఖీ కట్టడంపై కొందరు నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే ఈ ట్రోలింగ్‌పై కృతి సనన్ తాజాగా సోషల్ మీడియా వేదికగా మరోసారి గట్టి కౌంటర్ ఇచ్చారు. తన సోదరి నపుర్ సనన్‌తో కలిసి రాఖీ పండుగను జరుపుకున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న కృతి ఒక పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోలో ఇద్దరి చేతులు మాత్రమే కనిపిస్తుండగా, ఇద్దరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుని ఉన్నారు. (రాఖీ ఫ్యాషన్ కమిటీ ఇంకా సమావేశంలోనే ఉన్నట్లుంది.. కానీ మేం మాత్రం అసలైన విషయాలపైనే దృష్టి పెట్టాం అంటూ) ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్టు ద్వారా తన దుస్తులను విమర్శించిన వారికి ఆమె పరోక్షంగా చురకలంటించారు. అంతకుముందు కూడా మహిళల దుస్తుల ఆధారంగా వారి సంస్కృతిని, సంప్రదాయాలను జడ్జ్ చేయడంపై కృతి తీవ్రంగా స్పందించారు. పండుగలలో ముఖ్యం భావోద్వేగాలే తప్ప దుస్తులు కాదని ఆమె స్పష్టం చేశారు.

## నాని 'ది ప్యారడైజ్' నుంచి క్రేజీ అప్‌డేట్.. 'యెష నాగుల' సాంగ్ వచ్చేది అప్పుడే!



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని రెండో సింగిల్ డిజిటల్ లాంచ్‌కు రంగం సిద్ధమైంది. 'యెష నాగుల' అంటూ సాగే ఈ పాటను రేపు అధికారికంగా విడుదల చేయనుండగా.. దానికి ముందుగా ఈరోజు సాయంత్రం ఈ సాంగ్‌ను అనిరుధ్ కన్సర్ట్‌లో పాడబోతున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ పాటకు శ్యామ్ లిరిక్స్ అందించగా.. జంగి రెడ్డి, సందీప్ కుమార్ ఆలపించారు. అలాగే సందీప్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ చేయడం విశేషం. ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలీ కులకర్ణి, సంపూర్ణేష్ బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967